# కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించండి

- కారుగుర్తుకు ఓటెయ్యండి
- కరపత్రాలు పంచుతూ.. ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు
- ఊరూరా ఎన్నికల ప్రచారం


శ్రీరాంపూర్ : ఆర్కే-6 గుడిసెలు 5వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 1 : సింగరేణి కార్మికుడి బిడ్డగా, కష్టాలు తెలిసిన పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు ప్రజలను కోరారు. బుధవారం నస్పూర్, శ్రీరాంపూర్ 5వ వార్డు ఆర్కే-6 గుడిసెల్లోని వాడ వాడలా, ఇంటింటా పార్టీ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, మాజీ సర్పంచ్ గుంట జగ్గయ్య, మాజీ ఎంపీటీసీ గుమ్మడి శ్రీనివాస్‌తో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మేరుగు పవన్, మహిళా విభాగం అధ్యక్షురాలు వైద్య శ్రీలత, కౌన్సిలర్ వంగ తిరుపతి, పంబాల గంగాఎర్రయ్య, జనార్దన్, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు గరిసె రామస్వామి, మాజీ ఎంపీటీసీ గట్టయ్య, నాయకులు నోముల నరేందర్‌రెడ్డి, కందుల ప్రశాంత్, రఫీక్‌ఖాన్, రాజేశ్వర్‌రెడ్డి, లాటుకూరి రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి, మే 1 : చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్, బీఆర్‌ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు యాపల్ ఏరియాతో పాటు వార సంతలో నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచార కరపత్రాలను అందజేశారు. ప్రచారంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జే రవీందర్, సీనియర్ నాయకులు ఎండీ అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, ఓ రాజశేఖర్, ఈశ్వర్, బోరిగం వెంకటేశ్, మారం రామకృష్ణ, భూపెల్లి కనకయ్య, రాజలింగు, సీపెల్లి సాగర్, తిరుపతి, సంతోష్, సుగుణ, వినోద, అనంతలక్ష్మి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.


మందమర్రి : యాపల్ సంతలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# ఆత్రం సక్కును ఆదరించండి

- అభివృద్ధిని వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..
- ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి
- బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం..


రెబ్బెన : గోలేటి రిజర్వాయర్ వద్ద ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రెబ్బెన, మే 1 : ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ జౌరొద్దీన్, ఏఎంసీ మాజీ చైర్మన్ పర్లపల్లి వనజ, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబూరావ్, మాజీ సర్పంచ్‌లు పోటు సుమలత, బొమ్మినేని అహల్యాదేవి, మాజీ ఉప సర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, అన్నపూర్ణ మురళీగౌడ్, దుర్గారావు, అసీఫ్, పంబాల శ్రీను, సంగం శంకర్, ప్రతాప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కుంబారిలో..**

కౌటాల, మే 1 : సిర్పూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో మండలంలోని కుంబారి గ్రామంలో ఆదివాసీ మన్నెవార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నక్క శంకర్ ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కుంబారి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారి వెంట బీఆర్‌ఎస్ నాయకులు బండు పటేల్, దుర్గం వెంకటేశ్, చారి గోవింద్ రావు, మంగేశ్, లక్ష్మణ్, ప్రశాంత్, గ్రామస్తులున్నారు.

**దిందాలో..**

చింతలమానేపల్లి, మే 1 : మండలంలోని దిందా గ్రామంలో బీఆర్‌ఎస్ మండలస్థాయి నాయకులు డోకె రాజన్న, రామగోని నీలాగౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు రామగుండి మనోహర్, నికాడి వెంకటేష్, రంగయ్య, వినాయక, శ్రీనివాస్, దేవాజి, అనంతు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గుండాలలో..**

తిర్యాణి, మే 1 : కాంగ్రెసోళ్ల కల్లిబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని గుండాల గ్రామంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని వివరించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ వెడ్మ కమల, మాజీ సర్పంచ్‌లు కుర్సెంగ బాదిరావు, ముక్కెర సరిత, తోట లచ్చన్న, నాయకులు బ్రహ్మం, హన్మాండ్ల శంకరయ్య, ముత్యం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


కౌటాల : కుంబారిలో పార్టీలో చేరిన వారితో నాయకులు..


చింతలమానేపల్లి : దిందాలో నాయకుల ప్రచారం


తిర్యాణి : గుండాలలో..

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన చింతం మల్లయ్య, తండ్రి: రాయలింగు, వయస్సు: 63 సం॥లు, వృత్తి: రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి, నివాసం: ఇ.నెం. 2-136/1/A, బలరావుపేట, మం॥ లక్షెట్టిపేట్, జిల్లా: మంచిర్యాల, ఆదేశానుసారంతో తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఇంటి నివాస స్థలమునకు సంబంధించి ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నం॥ 2491/2005, తేది. 08-04-2005, సబ్ రిజిస్ట్రార్ మంచిర్యాల, నా క్లయింట్ బలరావుపేట నుండి లక్షెట్టిపేటకు తన ద్విచక్ర వాహనం మీద వెళ్తుండగా మార్గమధ్యలో ఇట్టి ఒరిజినల్ లింకు దస్తావేజు పోయినది, నా క్లయింట్ ఇట్టి దస్తావేజు దొరకడానికి అన్ని ప్రయత్నాలు చేసినా దొరకకుండా పోయినది. ఇట్టి విషయము తెలియపరుచుచు తేది: 23-04-2024 రోజున పోలీస్ లక్షెట్టిపేట గారికి రిపోర్టు చేయగా వారు విచారణ జరిపి తేది: 29-04-2024 రోజున అట్టి దస్తావేజు దొరకకుండా పోయినది అని సర్టిఫికేట్ ఇచ్చి ఉన్నారు.

నా క్లయింట్ ఇట్టి స్థలముపై బ్యాంక్ లోన్ నిమిత్తం Aadhar Housing Finance Limited, బ్రాంచ్ మంచిర్యాల గారి వద్ద సంప్రదించి యున్నారు. కావున ఇట్టి దస్తావేజు ఎవరికైనా దొరికిన, ఏదైనా అక్షేపణలు ఉన్నా, ఏవైనా క్లేమ్లు, చార్జీలు ఉన్న యెడల ఈ దిగువ అడ్రస్కు ప్రకటన తేది నుండి 7 రోజులలో అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియపరుచగలరు.

**ఆస్తి వివరాలు**

సర్వే నెం. 338/A, బలరావుపేట గ్రామశివారు మరియు గ్రామపంచాయతీ, లక్షెట్టిపేట మండలం, మంచిర్యాల జిల్లా, స్థల విస్తీర్ణం: ఎ. 0-04 1/2 గుంటలు లేక 544.5 చ॥గ॥ల, హద్దులు: తూర్పు: వెల్లపు శ్రీనివాస్ గారి భూమి, పడమర: పట్టెదరునిచే వదలబడిన రోడ్డు, ఉత్తరం: జిల్లా పరిషత్ రోడ్డు, దక్షిణం: అమ్మిన వారి భూమి.

తేది: 01-05-2024 స్థలం: మంచిర్యాల

Sd/- VODNALA SATYANARAYANA, PUDARI SRIKAR
Advocates,
H.No. 4-23, Opp: Laxmi Theatre, Mancherial. Cell: 9849652083

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677


తాండూర్ ఐబీలో..


చెన్నూర్‌లో..


రెబ్బెన : ఖైర్‌గూడ ఓసీపీలో..



కాగజ్‌నగర్ : సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

# ఘనంగా మే డే

- అరుణ పతాకాలు ఎగరేసిన నాయకులు, కార్మిక సంఘాలు
- ఆయా చోట్ల ర్యాలీలు..

హాజీపూర్/మంచిర్యాలటౌన్/తాండూర్/చెన్నూర్/భీమారం/రెబ్బెన/కాగజ్‌నగర్/దహెగాం/కన్నెపల్లి/కాసిపేట/కోటపల్లి/సీసీసీ నస్పూర్/శ్రీరాంపూర్/బెల్లంపల్లి/మందమర్రి/లక్షెట్టిపేట/దండేపల్లి/జన్నారం/కౌటాల/సిర్పూర్(టీ)/జైనూర్/ఆసిఫాబాద్ టౌన్ : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మే డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్మిక సంఘాలు, అసంఘటిత రంగాల కార్మికులు, నాయకులు అరుణ పతాకాలను ఎగరేసి, ర్యాలీలు తీశారు. చికాగో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. మంచిర్యాల పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం, అంబేద్కర్ మున్సిపల్ కార్మిక సంఘం, జాతీయ మానవ హక్కుల కమిటీ.., హాజీపూర్ మండలంలోని అసంఘటిత రంగాల కార్మికులు ఐఆర్పీపీ.., తాండూర్ మండల కేంద్రంలో, కార్మిక కాలనీల్లో కార్మిక సంఘాలు, తహసీల్ కార్యాలయం వద్ద సీఐటీయూ, టీబీజీకేఎస్, సీపీఐ, ఐఎన్టీయూసీ, ఇఫ్టూ.., చెన్నూర్ పట్టణంలో సీపీఐ, ఎమ్మార్పీఎస్(టీఎస్).., రెబ్బెన మండలం బెల్లంపల్లి ఏరియాలోని వివిధ గనులు, డిపార్టుమెంట్లలో టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ.., కాగజ్‌నగర్ పట్టణంలో సీఐటీయూ, ఐఎన్‌టీయూ.., దహెగాం మండలంలోని గ్రామాల్లో సీఐటీయూ.., కన్నెపల్లి మండల కేంద్రంలో సీపీఐఎంఎల్, ప్రగతి శీల యువజన సంఘం.., కాసిపేట మండలంలోని సోమగూడెం భరత్ కాలనీ కొమురయ్య భవన్ వద్ద, కాసిపేట-1, కాసిపేట-2 ఇంక్లైన్‌పై ఏఐటీయూసీ.., కోటపల్లి మండలంలోని కోటపల్లి, పారుపల్లిలో హమాలీ సంఘం.., సీసీసీ నస్పూర్ టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద, బెల్లంపల్లిలోని శాంతిఖని గని ఆవరణలో ఇఫ్టూ, టీఎన్టీయూసీ.., మందమర్రి పట్టణంలో టీబీజీకేఎస్, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ సంఘాల.., దండేపల్లి మండల కేంద్రంలో సీపీఐ.., కౌటాలలో సీఐటీయూ.., సిర్పూర్(టీ) మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుల.., జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో గ్రామీణ పేదల సంఘం.., భీమారం మండల కేంద్రంలో భవన నిర్మాణ, తాపీ మేస్త్రీల, హమాలీ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులను ఎంపీడీవో రాధ రాథోడ్ సన్మానించారు. లక్షెట్టిపేట పట్టణంలో ఏఐటీయూసీ, సీపీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ తీశారు. జన్నారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కార్మికులు జెండాను ఎగరేశారు. శ్రీరాంపూర్‌లో రాష్ట్ర కనీస వేతనాల కార్పొరేషన్ చైర్మన్ జనక్‌ప్రసాద్, బస్టాండ్ కార్మికుడి విగ్రహం వద్ద సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (బీఆర్ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల రాజేశం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ నేత నడిపెల్లి విజిత్‌రావు, నాయకులు పాల్గొన్నారు. అలాగే ఐఎన్టీయూసీ, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ , శ్రీరాంపూర్ నర్సరీ వద్ద కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శ్రీరాంపూర్ ఎస్సార్పీ-1 గని వద్ద వేడుకల్లో ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య పాల్గొన్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఆధ్యక్షుడు బ్రహ్మానందం పిలుపు మేరకు కాంట్రాక్టు కార్మికులు, హమాలీ, సివిక్, సివిల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు ర్యాలీ తీశారు. ఆసిఫాబాద్ పట్టణంలో సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు హాజరయ్యారు.


మంచిర్యాల టౌన్ : మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండా ఎగరేస్తున్న నాయకులు


కోటపల్లి : పారుపల్లిలో..


సీసీసీ నస్పూర్ : నస్పూర్ యూనియన్ ఆఫీస్ వద్ద..


కౌటాల : సీఐటీయూ ఆధ్వర్యంలో..


శ్రీరాంపూర్ కాలనీలో విగ్రహానికి నివాళులు..

## పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోండి

హాజీపూర్, మే 1 : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రాములు బుధవారం ప్రకటనలో సూచించారు. ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు అభినందనలు


విద్యార్థులతో కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, మే 1 : పది ఫలితాల్లో మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థులు నవదీప్, రిషితవర్మ 10 జీపీఏ సాధించగా, బుధవారం మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అభినందించారు. అలాగే డీఈవో యాదయ్య కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 4,5న వాలీబాల్ టోర్నీ

తాండూర్, మే 1 : కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా తాండూర్ మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ఈ నెల 4, 5వ తేదీల్లో నిర్వహించే వాలీబాల్ టోర్నీని విజయవంతం చేయాలని సీఐ కే కుమారస్వామి పిలుపునిచ్చారు. తాండూర్, భీమిని, కన్నెపల్లి మండలాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పాల్గొనే జట్లు పూర్తి వివరాల కోసం పోలీస్ స్టేషన్లలో తాండూర్ ఎస్ఐ 87126 56575, భీమిని ఎస్ఐ 87126 56578, కన్నెపల్లి ఎస్ఐ 87126 56577, కో-ఆర్డినేటర్స్ సీహెచ్ మల్లేశ్ పీసీ మాదారం 94419 94740, ఎం శివ ప్రసాద్ 62818 64167 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పోటీల్లో విద్యార్థి ప్రతిభ

నస్పూర్, మే 1 : ఖమ్మంలో ఏప్రిల్ 28, 29, 30 తేదీల్లో జరిగిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాలలోని కార్మెల్ స్కూల్ చెందిన విద్యార్థి సత్య చతుర్వేది ప్రతిభ చూపాడు. అండర్-15 విభాగంలో ద్వితీయ, డబుల్స్‌లో ప్రథమ స్థానం సాధించాడు. ప్రిన్సిపాల్ సిస్టర్ రిన్సీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## క్రీడాకారుడికి ఘన సన్మానం


క్రాంతి కిరణ్‌ను సన్మానిస్తున్న వాకర్స్ సభ్యులు

మందమర్రి, మే 1: అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపి, సింగరేణి తరుపున పబ్లిక్ సెక్టార్ జట్టులో చోటు సంపాధించిన మందమర్రి ఏరియా కేకే-5 గని బదిలీ వర్కర్ క్రాంతి కిరణ్‌ను బుధవారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఓ రాజశేఖర్, గుడి ప్రసాద్, సత్యనారాయణ, కుదిరె తిరుపతి, సాంబమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అగ్ని ప్రమాదం

బెల్లంపల్లి, మే 1 : పట్టణంలోని పాత సీఎస్ఐ చర్చి ముందు బుధవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రిలయన్స్ 5జీ టవర్ సమీపంలో ఉన్న ఎండిపోయిన మొక్కలకు నిప్పంటుకోగా, టవర్ బ్యాటరీకి అంటుకుంది. పక్కనే ఉన్న సింగరేణి క్వార్టర్ ప్రహరీకి వ్యాపించడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి, మంటలను ఆర్పివేశారు. బ్యాటరీ పాక్షికంగా కాలిపోయింది.

## క్రికెట్ టోర్నీ ప్రారంభం

రెబ్బెన, మే 1: మండలంలోని నవేగాం గ్రామంలో బుధవారం మాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వడై నారాయణరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ వడై మాధవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నీకొడే హనుమంతురావు, దోమల పోచయ్య, వడై అరుణ్‌కుమార్, వెంకటేశ్ ఉన్నారు.

## మహిళలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే


మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్

కౌటాల, మే 1: మహిళలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. మండల కేంద్రంలోని జగదాంబా ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ బిల్లు కల్పించలేదని, మహిళలను అగౌరవపరిచిందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే మహిళ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేశ్, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, అశోక్, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎంహెచ్‌వో బాధ్యతల స్వీకరణ


డీఎంహెచ్‌వో అనిత

మంచిర్యాల ఏసీసీ, మే 1 : మంచిర్యాల డీఎంహెచ్‌వోగా డా.ఎస్.అనిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రోగ్రాం అధికారులతో, మినిస్టరి స్టాఫ్‌తో సమీక్ష సమావేశం నిర్వహించి, తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డా షయాజ్‌ఖాన్, డా అనిల్‌కుమార్, డెమో భూక్యా వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


2001-02 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

# అ'పూర్వ' సమ్మేళనం..

దండేపల్లి, మే 1 : దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2001-02 పూర్వ విద్యార్థులు బుధవారం సమ్మేళనం నిర్వహించారు. చదువులు ముగించుకొని భవిష్యత్‌ను వెతుక్కుంటూ వెళ్లిపోయిన విద్యార్థులు 23 ఏండ్ల తర్వాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరి యోగక్షేమాల ఒకరు తెలుసుకున్నారు.

## భక్తి మార్గమే సన్మార్గం


లంబాడాలతో ప్రేమ్ సింగ్ మహారాజ్

బెజ్జూర్, మే 1 : ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకుంటూ సుఖ శాంతులతో తమ జీవనవిధానాలను కొనసాగించుకోవాలని సేవాలాల్ దీక్షగురు శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని లంబాడి గూడలోని జగదాంబ ఆలయంలో స్థానిక భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భోగ్ బండార్‌లో పాల్గొని అందరూ సన్మార్గంలో నడుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులు ప్రారంభం


ఆసిఫాబాద్ టౌన్ : క్రీడాకారులు, కోచ్‌లతో రమాదేవి

ఆసిఫాబాద్ టౌన్, మే 1 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో 11 క్రీడలకు సంబంధించి సమ్మర్ క్రీడా క్యాంపులు బుధవారం డీ వైఎస్‌వో ఆర్ రమాదేవి ప్రారంభించారు. మే 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సోనియా, గిరిజన క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, అథ్లెటిక్స్ విద్యాసాగర్, పీఈటీ గుండం లక్ష్మణ్, క్యాంపు శిక్షకులు శ్రీనివాస్, రవి, రాకేశ్, తిరుపతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

**రాళ్లకన్నెపల్లిలో..**

తిర్యాణి, మే 1 : మండలంలోని గడలపల్లి పంచాయతీ పరిధి రాళ్లకన్నెపల్లిలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షకులు జలేందర్ వేసవి శిక్షణ ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. పీడీలు గుండం లక్ష్మణ్, కుర్సెంగ శ్రీనివాస్, పెందోర్ శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ ఎస్ఐ సస్పెన్షన్

- పీడీఎస్ రైస్ అక్రమ దందా విచారణలో అలసత్వమే కారణం

హైదరాబాద్, మే1 (నమస్తే తెలంగాణ): పీడీఎస్ రైస్ అక్రమ దందా కేసు వ్యవహారంలో దర్యాప్తు విషయంలో ఆలసత్వంతో వ్యవహరించినందుకు రామగుండం కమిషనరేట్ పరిధిలోని తాండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే జగదీశ్‌ను సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు మల్టీ జోన్ 1 ఐజీ ఏవీ రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణ, నేర సమీక్షకు రామగుండం కమిషనరేట్ కార్యాలయానికి వచ్చిన మల్టీ జోన్1 ఐజీ పీడీఎస్ రైస్ కేసులపై సమీక్షించారు. గత నెల 20న తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన పీడీఎస్ బియ్యం అక్రమ దందా కేసును కూడా విచారించారు. సమీక్షించారు. ఆ కేసు విచారణలో తాండూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ జగదీశ్ అలసత్వంతో వ్యవహరించడంతో పాటు, పలు ఆరోపణలు వచ్చినట్లు గుర్తించారు. తాండూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐని సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.